# రాష్ట్ర స్థాయి 3Rs మదింపు సర్వే

**(చదవడం, రాయడం మరియు గణిత చతుర్విధ ప్రక్రియలు)**

**2 నుంచి 5 తరగతుల పిల్లలకు**

**రాష్ట్రస్థాయి మదింపు సర్వే - 2016-17**

**(తెలుగు, ఇంగ్లీషు మరియు గణితము)**

www.ednforum.com

# కరదీపిక

**రాష్ట్ర విద్యా, పరిశోధన మరియు శిక్షణా సంస్థ**

**మరియు సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్**

**లక్ష్యం :** నేటి భారతదేశంలో మేధావులు, వివేకవంతులతో కూడిన సమాజ నిర్మాణం కోసం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మానవ వనరులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ప్రపంచంలోనే భారతదేశం ఒక ఉన్నతస్థానాన్ని సొంతం చేసుకోగల్గుతుంది. మానవ వనరులు సమర్థవంతంగా ఎదగాలంటే – నాణ్యమైన విద్య ఎంతో అవసరం.

అయితే ప్రస్తుతం మన రాష్ట్రంలోని వేలాది పాఠశాలల్లో చదువుకుంటున్న లక్షలాదిమంది బాలలు పాఠశాల విద్య ద్వారా సాధిస్తున్న సామర్థ్యాల తీరుతెన్నులు పునఃసమీక్ష చేయవలసిన అవసరం ఏర్పడింది. ఇటీవలి అధ్యయనాలు మనరాష్ట్రంలోని పిల్లల అభ్యసన సామర్థ్యాలు తగినంతగా లేవని తెలియజేస్తున్నాయి. అందుకోసమే 3Rs మదింపు సర్వే ద్వారా పూర్తి స్థాయిలో పిల్లల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసి, తద్వారా లోటుపాట్లను సవరించుకుని, నాణ్యతా ప్రమాణాలు గల మంచి విద్యావిధానంద్వారా చక్కటి భావితరాలను పెంపొందించాలనే పవిత్ర లక్ష్యంతో ఈ అధ్యయనాన్ని చేపట్టింది.

ప్రతి విద్యార్థి స్థాయినీ బాహ్యమూల్యాంకనం ద్వారా అంచనా వేసి, పిల్లల స్థాయిని ఖచ్చితంగా గుర్తించి, విద్యార్థికి ఉపాధ్యాయునికి తెలియజేసి, తద్వారా స్వీయ లక్ష్యాలను నిర్ణయించుకునేలా ఉపాధ్యాయునికి తోడ్పడి, విద్యార్థుల స్థాయిని మెరుగుపరచడానికి కృషి చేసే వీలు కలుగుతుంది.

రాష్ట్ర స్థాయినుంచి పాఠశాల స్థాయివరకు విద్యాశాఖలోని ప్రతిఒక్కరికి లక్ష్యాలను నిర్ధారించి, పిల్లలకు తరగతుల వారీగా వయస్సులవారీగా, తగిన సామర్థ్యాలను పెంపొందించే దిశలో నాణ్యమైన విద్యను అందించేందుకు దోహదపడేలా అధ్యయనం నిర్వహించబడుతుంది.

రాష్ట్ర విద్య పరిశోధనా మరియు శిక్షణాసంస్థ ఆధ్వర్యంలో A.P. Online ద్వారా సమీకరించిన డాటా నివేదికల ఆధారంగా నిపుణుల విశ్లేషణ ననుసరించి, తరగతులవారీ విషయ అవగాహన స్థాయిలను అంచనావేసి, లోపాలుంటే వాటిని గుర్తించి, వారికి తగు బోధనా మార్గదర్శకాలను సూచిస్తారు. పై విశ్లేషణలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారు కనీస సామర్థ్యాలను సాధించే దిశగా, ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, నిర్దుష్ట కాలపరిమితితో కూడిన అభ్యసనా కృత్యాలను (రెమిడియేషన్) రూపొందిస్తారు.

2022 సంవత్సరం నాటికి తెలుగు, ఆంగ్లము, గణితము విషయాలలో విద్యార్థులకు నిర్దేశించబడిన కనీస అభ్యసన స్థాయిలకన్నా ప్రతిఒక్కరు మెరుగైన స్థాయిలో ఉండాలి.

www.eenforum.com

**ముఖ్య ఉద్దేశ్యాలు :**

**విద్యార్థి అభ్యసనా సామర్థ్యాలను అంచనావేయడం :**

★ రాష్ట్రవ్యాప్త అధ్యయనం 2, 3, 4, 5 తరగతుల వారికి నిర్వహించడం ద్వారా వెనుకబడిఉన్న విద్యార్థులకు ప్రత్యామ్నాయ బోధన ద్వారా వారి సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశ్యం.

★ ఉపాధ్యాయులలో మెరుగైన సమర్థవంతమైన బోధనకు కావలసిన నాణ్యతను పెంపొందించడం.

★ పాఠశాల విద్యావిధానాన్ని మెరుగుపరచడం.

★ 2022 కల్లా 2, 3, 4, 5 తరగతులకు నాణ్యమైన మెరుగైన విద్యాప్రమాణాలు పెంపొందేవిధంగా కృషి చేయడం.

★ 2019 కల్లా 3వ తరగతి పూర్తయ్యేనాటికి నూటికి నూరుశాతంమంది విద్యార్థులు చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలను సమర్థవంతంగా నేర్చుకునేలా చర్యలు తీసుకోవడం.

★ ఈ Baseline Test ద్వారా అభ్యసన సామర్థ్యాల సాధనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా శిక్షణ ఇచ్చి ఇతర విద్యార్థులతో సమానంగా విద్యను కొనసాగించడానికి తోడ్పడటం.

★ ప్రతి ఉపాధ్యాయునికి Tool Kit అందించి తమకి అవసరమైన (విద్యార్థులకు, తరగతిగదులకి అనువైన) Tool Kit తయారుచేసుకుని సమర్థవంతంగా ఉపయోగించగలిగే విధంగా అవగాహన కల్పించడం.

**మూల్యాంకనం ఎవరికి? :** రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా, మండలపరిషత్, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 2, 3, 4, 5 తరగతులలోని పిల్లలందరిని మూల్యాంకనం చేస్తారు. అదేవిధంగా తెలుగు, ఉర్దూ, కన్నడ, తమిళ, ఒడియా మరియు ఆంగ్ల మాధ్యమాలలో చదువుతున్న పై తరగతుల పిల్లలనందర్నీ మూల్యాంకనం చేస్తారు.

**మూల్యాంకన కర్తలు :** బోధన చేసే ఉపాధ్యాయులే మూల్యాంకనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ నేటి పోటీ ప్రపంచంలో – అన్ని పరీక్షలూ బోధన చేసినవారితో కాకుండా, ఇతరులతో నిర్వహించడం, మూల్యాంకనం చేయడం పరిపాటి. అదేవిధంగా క్రింది తరగతులలో కూడా – విద్యార్థులను మూడవ పక్షంతో మూల్యాంకనం చేయించడం ద్వారా నిష్పాక్షికమైన స్పష్టమైన ఖచ్చితమైన ఫలితాలను తెలుసుకోవచ్చు. అందుచేత, జిల్లాలోని, ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణాసంస్థలు, ప్రైవేటు విద్యా శిక్షణాసంస్థలు బి.యిడి, యం.యిడి కళాశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయ విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళి మూల్యాంకనం చేస్తారు. అవసరమైనచోట్ల పోస్ట్‌గ్రాడ్యుయేషన్ విద్యార్థులు కూడా ఈ అధ్యయనంలో పాల్గొంటారు.

**మూల్యాంకనం చేసే అంశాలు :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల్లో 2, 3, 4, 5 తరగతుల విద్యార్థులకు ఆయా తరగతుల్లో సాధించాల్సిన విద్యాప్రమాణాలపై

1. మాతృభాష (తెలుగు, ఉర్దూ, కన్నడం, తమిళం, ఒడియా)
2. ఇంగ్లీషు
3. గణితం

అంశాలపై విషయ పరిజ్ఞానంపై కాకుండా, కనీస సామర్థ్యాలను ఎంతవరకు సాధించారు అనే విషయం మూల్యాంకనం చేయబడుతుంది.

**3R Assessment :** 2, 3, 4, 5 తరగతులలో కనీస సామర్థ్యాలను సాధించలేని విద్యార్థులను నిర్దిష్ట స్థాయిలో రూపొందించిన ప్రశ్నాపత్రము ద్వారా తెలుగు/మాతృభాష, ఆంగ్లము, గణితము మొదలగు విషయములలో పరీక్ష నిర్వహించి గుర్తించటమే 3R లక్ష్యం.

ఈ పరీక్షా నిర్వహణ ద్వారా

★ విద్యార్థులలో భాషానైపుణ్యాలు మరియు గణిత విషయములందు సాధించిన సామర్థ్యాలను అంచనావేయుట.

★ ప్రత్యామ్నాయ బోధన అవసరమైన విద్యార్థులను గుర్తించుట.

★ 3R అధ్యయనాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక సంవత్సరమంతా వారికి ప్రత్యామ్నాయ బోధనా విధానాన్ని రూపొందించుట.

www.ednforum.com

★ ప్రత్యామ్నాయ బోధనా విధానాలను ఉపాధ్యాయులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించుట.

ఈ పరీక్షలో 70 ప్రశ్నలుంటాయి. (తెలుగులో 23 ప్రశ్నలుంటాయి. ఇందులో వ్రాతపరీక్షకు 15 మరియు మౌఖికపరీక్షకు 8 కేటాయించారు. ఆంగ్లంలో 23 ప్రశ్నలుంటాయి. ఇందులో వ్రాతపరీక్షకు 15 మరియు మౌఖికపరీక్షకు 8 కేటాయించారు. గణితంలో 24 ప్రశ్నలుంటాయి. ఇందులో వ్రాతపరీక్షకు 20 మరియు మౌఖిక పరీక్షకు 4 ప్రశ్నలు కేటాయించారు. పరీక్షా సమయం 3 గంటలు. తెలుగు : 1 గంట, ఇంగ్లీషు : 1 గంట, గణితం : 1 గంట సమయం నిర్ధారించబడినది. వ్రాతపరీక్ష అనంతరం మౌఖికపరీక్షనందు పాల్గొనాలి. వ్రాతపరీక్షకు 1 గంట 30 ని॥ మరియు మౌఖికపరీక్షకు 1 గంట 30 ని॥ సమయం. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థికి అదనంగా 30 ని॥ కేటాయించడమైనది.

**ప్రశ్నాపత్రం తీరు :** ఒకే ప్రశ్నాపత్రంలో స్థాయిలవారీగా 2, 3, 4, 5 తరగతుల ప్రశ్నలు ఇవ్వబడతాయి. ప్రశ్నాపత్రం తెలుగు, తమిళం, కన్నడం, ఉర్దూ, ఒడియా భాషల్లో ఉంటుంది. మాతృభాష, ఇంగ్లీషు మరియు గణితంలో మౌఖిక మరియు రాతపూర్వక ప్రశ్నలుంటాయి. వ్రాత మరియు మౌఖిక ప్రశ్నాపత్రాలు విడివిడిగా ఇవ్వబడతాయి.

**మౌఖిక పరీక్షను నిర్వహించే విధానం :** ప్రతి విద్యార్థినీ వ్యక్తిగతంగా, మౌఖిక పరీక్ష చేయాలి. వినడం, మాట్లాడటంలో ఇచ్చిన అంశాన్ని చదివి వినిపించాలి. ఇవ్వబడిన మౌఖిక ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలద్వారా విద్యార్థులను పరీక్షించి సూచించిన విధంగా మార్కులను నమోదు చేయవలెను.

అదేవిధంగా చదవడానికి ఉద్దేశించిన అంశాన్ని వ్యక్తిగతంగా (ఇతర విద్యార్థులనుంచి దూరంగా ఉంచాలి) ప్రతి ఒక్కరితో చదివించి మార్కులు కేటాయించాలి. అధ్యయన పరీక్షను నిర్వహించిన నిర్వాహకులే – ఆయా సమాధానపత్రాలను మూల్యాంకనం చేసి నిర్ధారిత మూల్యాంకన పత్రంలోనూ మార్కులను నమోదు చేయాలి. మౌఖిక పరీక్ష నిర్వహించు సమయంలో – విద్యార్థి సాధించిన మార్కులను అప్పటికప్పుడే నమోదుచేయాలి.

మౌఖిక ప్రశ్నాపత్రంలో 20 ప్రశ్నలు ఉంటాయి. మౌఖిక పరీక్ష సమయం : 1.30 గం. మౌఖిక ప్రశ్నాపత్రంలో తెలుగు, ఇంగ్లీషు, గణితంకు సంబంధించిన ప్రశ్నలుంటాయి. రాతపరీక్ష అయిన వెంటనే ఒక్కొక్క విద్యార్థినీ పిలిచి మౌఖికంగా పరీక్షించవలెను. ఒక్కో విద్యార్థిని మౌఖికంగా పరీక్షిస్తున్నప్పుడు మార్కులను ఆ విద్యార్థి యొక్క మూల్యాంకన పత్రంనందు ఆ ప్రశ్నలకు సంబంధించిన బాక్సులో అప్పటికప్పుడే నమోదుచేయాలి.

**ప్రశ్నలు ఎలా ఉంటాయి?? :** 2, 3, 4, 5 తరగతులకు తెలుగు, ఇంగ్లీషు, గణితంలోని కనీస అభ్యసన స్థాయిలను పరీక్షించే విధంగా మౌఖిక మరియు రాతపూర్వక ప్రశ్నలుంటాయి. ఇవి విషయంతో సంబంధం లేకుండా కనీస అభ్యసన స్థాయిలను పరీక్షించే విధంగా ఉంటాయి.

**పరీక్షాపత్ర రూపకల్పన :** రాష్ట్రస్థాయిలో 5 రజుల వర్కుషాపును నిర్వహించి విషయనిపుణులు, జిల్లా విద్యా శిక్షణా సంస్థ అధ్యాపకులు, రాష్ట్ర విద్య పరిశోధనా శిక్షణాసంస్థ ఆచార్యులు, SIEMAT అధ్యాపకులు, ప్రధమ్ అన్ మరియు CSSL స్వచ్ఛందసంస్థలు ఇందులో పాల్గొన్నారు.

SCERT రూపొందించిన ప్రశ్నాపత్రాన్నే CSSL (Centre for Science of Student Learning) అనే స్వచ్ఛంద సంస్థ సమగ్రంగా ప్రతి ప్రశ్నని అధ్యయనం చేసి తగు సలహాల ద్వారా ప్రశ్నాపత్రాన్ని ఆధునికీకరించడం జరిగింది. తరగతిగదిలో బోధనానుభవం ఉన్న ఉపాధ్యాయులు, ఒక గుర్తింపు పొందిన స్వచ్ఛందసంస్థ ప్రతినిధి సంయుక్తంగా చర్చించి అనుభవజ్ఞుల సాయంతో సంయుక్తంగా పరీక్షాపత్రాలను రూపొందిస్తారు.

www.ednforum.com

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో, నిర్ణీత తేదీలలో (సమాచారం తెలియచేయబడుతుంది) అధ్యయన పరీక్షను నిర్వహిస్తారు.

## Competency wise Marks Secured

| Subjects | S.No. | Competency | No. of Questions | Maximum Marks |
|---|---|---|---|---|
| Telugu | 1. | అక్షరాలను గుర్తించుట | 5 (1-5) | 5 |
| | 2. | వాక్యాలు రాయడం | 5 (6-10) | 5 |
| | 3. | పేరా చదవడం | 5 (11-15) | 5 |
| | 4. | పదాలు చదవడం (మౌఖికం) | 4 (16-19) | 4 |
| | 5. | వాక్యాలు చదవడం (మౌఖికం) | 4 (20-23) | 4 |
| | | **మొత్తం** | **23** | **23** |
| English | 1. | Recognizing letters | 5 (24-28) | 5 |
| | 2. | Writing sentences | 5 (29-33) | 5 |
| | 3. | Reading comprehension (Paragraph) | 5 (34-38) | 5 |
| | 4. | Reading words (oral test) | 4 (39-42) | 4 |
| | 5. | Reading sentences (oral test) | 4 (43-46) | 4 |
| | | **Total** | **23** | **23** |
| Maths | 1. | సంఖ్యలను గుర్తించుట | 4 (47-50) | 4 |
| | 2. | కూడికలు | 3 (51-53) | 3 |
| | 3. | తీసివేతలు | 3 (54-56) | 3 |
| | 4. | గుణకారములు | 3 (57-59) | 3 |
| | 5. | భాగహారములు | 3 (60-62) | 3 |
| | 6. | వాక్యరూప సమస్యల సాధన | 4 (63-66) | 4 |
| | 7. | మౌఖికం | **4 (67-70)** | **4** |
| | | **మొత్తం** | **24** | **24** |
| | | **గ్రాండ్ టోటల్** | **70 (1-70)** | **70** |

**Note : A+ = Above 90%, A = 71-90%; B+ = 51-70; B = 41-50%; C = 40 and below**

**ప్రయోగాత్మక మదింపు :** నాణ్యత (Validity), ప్రామాణికత (Reliability), Suitability లను నిర్ధారించేందుకై ముందుగా ఎంపిక చేయబడిన 3 జిల్లాలలో (గుంటూరు, అనంతపురం, విజయనగరం జిల్లాలలో ప్రయోగాత్మక పరీక్ష (Pilot Assessment) చేయడం జరిగింది. ప్రతీ జిల్లాలో 3 ప్రాథమిక/ప్రాథమికోన్నత పాఠశాలలు దీనికొరకు ఎంపికచేసి నిర్వహించడం జరిగింది.

www.ednforum.com

పై మూడు జిల్లాల విద్యార్థుల ప్రగతిని జాబితా ఆధారంగా సమీకరించి, SPSS సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రతి ప్రశ్నయొక్క కఠినత్వ స్థాయిని Stastistical గా గ్రహించి, ప్రశ్నపత్రంలోని లోపాలు సవరించి Standard గా ఉండే ప్రశ్నాపత్రాలను తయారుచేయవచ్చు. మరియు Pilot జరుగుతున్న సమయంలో ప్రశ్నల స్వభావంపై అక్కడ ఉన్న ఉపాధ్యాయులనుంచి, DIET విషయ నిపుణులనుంచి, నిర్వాహకుల సూచనలు, సలహాల ఆధారంగా, పిల్లల అభిప్రాయాల ద్వారా సేకరించిన సమాచారంతోబాటు కంప్యూటర్‌లోని SPSS సాంకేతిక నైపుణ్యంతో ప్రశ్న యొక్క కఠినత్వ స్థాయిని జోడించి ఒక సమగ్రమైన ప్రశ్నాపత్రాన్ని (Standardised Test Paper) రూపొందిస్తారు.

ప్రశ్నాపత్రంలో ఇవ్వబడిన ప్రశ్నను Standardised గా ఉండనియెడల ఆ ప్రశ్నలను ఆ Tool నుంచి తొలగించి, ఆ స్థానంలో Pilot లో నిర్వహించబడి, Standardise చేసిన వేరొక ప్రశ్నను మార్చడం జరిగింది.

## 3R Assessment నిర్వహణలో ఎవరెవరు ఏమేమి చేస్తారు?? :

**1. రాష్ట్ర స్థాయిలో :**

**SCERT, SSA :**

★ 3R Assessment - 2016-17 విధాన రూపకల్పన చేయడం

★ ప్రశ్నాపత్రాల తయారీ మరియు మదింపు సర్వే నిర్వహణ

★ జిల్లా అధికారులకు సర్వే నిర్వహణకు తగు సూచనలు చేయడం

★ జిల్లా యంత్రాంగానికి అవగాహన కల్గించడం

★ సర్వే నిర్వహణకు నిధుల బదలాయింపు

★ సర్వే నిర్వహణ పర్యవేక్షణ

★ సర్వే ఫలితాల విశ్లేషణ, నివేదికల రూపకల్పన

★ తదనంతర కార్యక్రమాలు

★ ఫలితాల ఆధారంగా ప్రత్యామ్నాయ బోధన నిర్వహణకు సమాయత్తం చేయుట

**2. జిల్లా స్థాయిలో :** జిల్లాస్థాయిలో ఈ దిగువ నివ్వబడిన అధికారులతో కమిటీ ఏర్పాటుచేస్తారు.

| | | |
|---|---|---|
| జిల్లా విద్యాశాఖాధికారి | – | అధ్యక్షులు (Chairman) |
| జిల్లా విద్యా శిక్షణాసంస్థ ప్రధానాచార్యులు | – | కన్వీనర్ |
| ఉప విద్యాధికారి | – | మెంబర్ |
| అకడమిక్ మానిటరింగ్ అధికారి | – | మెంబర్ |
| DCEB సెక్రటరి | – | మెంబర్ |

జిల్లా విద్యాశాఖాధికారి – DYEO ల సాయంతో 3Rs Assessment 2016-17 ను పూర్తిగా పర్యవేక్షించాలి. అన్ని కార్యక్రమాలు సకాలానికి సక్రమంగా నిర్వహించబడేవిధంగా చర్యలు తీసుకోవాలి.

**జిల్లా విద్యా శిక్షణాసంస్థ ప్రధానాచార్యులు :** జిల్లాలో 2, 3, 4, 5 తరగతుల విద్యార్థుల సంఖ్య నిర్ధారణకు అణుగునంగా పరీక్ష నిర్వాహకుల సంఖ్య, వారి ఎంపిక, శిక్షణ, పరీక్ష, డాటా ఎంట్రీ (నమోదు), పర్యవేక్షణ.

www.edmforum.com

**అకడమిక్ మానిటరింగ్ అధికారి (AMO) మరియు జిల్లా పరీక్షా బోర్డు సెక్రటరీ (DCEB సెక్రటరీ) :** వీరు సంయుక్తంగా ప్రశ్నాపత్రాలను మండలాలవారీగా విభజించి, ఆయా మండలాలకు నిర్ణీత తేదీకల్లా, నిర్ణీత సమయానికి తగినంత ముందుగా చేరేలా, సరిపోయేనన్ని చేరాయో లేదో గమనించడం.

3. **మండల స్థాయిలో : మండల విద్యాశాఖాధికారి :** స్కూలు కాంప్లెక్స్‌లో ప్రధానోపాధ్యాయులకు, అనుబంధ పాఠశాలల పరీక్ష నిర్వాహకులకు ఉపాధ్యాయ విద్యార్థులను కేటాయించడం, ప్రశ్నాపత్రాలు సకాలంలో పాఠశాలకు అందేలా చూడడం. జవాబుపత్రాల సేకరణ మరియు సరఫరా.

   జిల్లా విద్యా శిక్షణాసంస్థ ప్రధానాచార్యులు AMO, DYEO, DCEB సెక్రటరీ, MEO లతో సమావేశం ఏర్పాటుచేసుకుని, పాఠశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్య, కావలసిన పరీక్షా నిర్వాహకుల సంఖ్య, సేకరణ మరియు ప్రశ్నాపత్రాలను మండలస్థాయికి పాఠశాలస్థాయికి చేర్చేందుకు ప్రణాళిక సిద్ధంచేసుకుని, జిల్లా విద్యా శాఖాధికారికి సమర్పించాలి.

   **పాఠశాల స్థాయి :** పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పరీక్ష నిర్వహణ సకాలంలో జరిగేలా చూసి మూల్యాంకనం చేయబడిన సమాధాన పత్రాలను మండల కేంద్రానికి చేర్చడానికి సహకరించాలి.

## సామర్థ్యాలస్థాయి నిర్ధారణ అధ్యయన పరీక్ష :

### మూల్యాంకన నిర్వాహకులకు సూచనలు :

1. మూల్యాంకనం చేయడానికి ఎంపిక చేయబడిన ఉపాధ్యాయ విద్యార్థులు మండలస్థాయిలో జరిగే శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి. జిల్లాలో ప్రతీ పాఠశాలకు (PS or UP) కు ఇద్దరు Investigators ను గుర్తించాలి. వారికే పూర్తి శిక్షణ ఇచ్చి ఒకేరోజు 3 గంటలలోపు Assessment ను పూర్తిచేయాల్సి ఉంటుంది.
2. పరీక్ష నిర్వహించే విధానం, ప్రశ్నాపత్రాల లక్షణాలు, సమాధానపత్రాలు, దిద్దే విధానం, మార్కులను నిర్ధారిత నమూనాలో రాసే పద్ధతి మొదలైన విషయాలపై పూర్తి అవగాహన పొందాలి.
3. స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి సహాయకునితో కలిసి ప్రశ్నపత్రాలను తీసుకుని సకాలంలో కేటాయించిన పాఠశాలకు చేరుకోవాలి.
4. పాఠశాల ఉపాధ్యాయులకు తనను తాను పరిచేయం చేసుకుని ప్రధానోపాధ్యాయుల వారి సమక్షంలో ప్రశ్నాపత్రాల కవరును సీలు తీసి పరీక్ష నిర్వహించడానికి సిద్ధం కాలవాలి.
5. ప్రతీ పరీక్షా పత్రంతో బాటుగా మూల్యాంకనాపత్రం కూడా జతపరచబడి ఉంటుంది.
6. 2, 3, 4 మరియు 5 తరగతుల పిల్లలను విడిగా కూర్చోబెట్టాలి.
7. మౌఖిక పరీక్ష కోసం ఒక్కొక్క విద్యార్థినీ పిలిచి ప్రశ్నించడం, మాట్లాడించడం చేయాలి. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతోబాటు అవసరమైతే అనుబంధ ప్రశ్నలు కూడా అడిగి పిల్లలను మాట్లాడించాలి.
8. మౌఖిక పరీక్ష నిర్వహించేటప్పుడు ప్రశ్నలను లేదా పేరాగ్రాఫ్‌ను స్పష్టంగా రెండు లేదా మూడుసార్లు చదివి విన్పించాలి.
9. మౌఖికపరీక్ష నిర్వహిస్తున్నప్పుడే విద్యార్థి పొందిన మార్కులను తొలుత ప్రశ్నపత్రంలోనూ – తదుపరి మూల్యాంకన పత్రంలోనూ నమోదుచేయాలి.

www.ednforum.com

10. ఉక్తలేఖనం (dictation) చేస్తున్నప్పుడు విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో స్పష్టంగా రెండు లేక మూడుసార్లు చెబుతూ నిర్వహించాలి.

11. రాత పరీక్షా సమయంలో విద్యార్థులందరినీ దూరం దూరంగా కూర్చోబెట్టాలి.

12. పరీక్షాసమయం 3 గంటలు. తెలుగు 1 గంట, ఆంగ్లం 1 గంట మరియు గణితం 1 గంట సమయం ఇవ్వటం జరిగింది.

13. వ్రాతపరీక్ష అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించవలెను. వ్రాతపరీక్షకు 1 గంట 30 ని॥ మరియు మౌఖిక పరీక్షకు 1 గంట 30 ని॥ సమయం ఇవ్వడం జరిగింది.

14. పరీక్ష నిర్వహిస్తున్న సమయంలో నిర్వాహకులు మాత్రమే పరీక్ష హాలులో ఉండాలి. ఇతర ఉపాధ్యాయులను అనుమతించకూడదు.

15. విద్యార్థులు సమాధానాలను ఇతరులదాంట్లో చూసి రాయకుండా – ఉపాధ్యాయులు చెప్పి రాయించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలి.

16. విద్యార్థులే ప్రశ్నలను స్వయంగా చదివి అర్థంచేసుకొని సమాధానాలు రాయాలి. రాయడానికిగానీ, జవాబులు గుర్తుకు వచ్చేందుకుగానీ సహాయం చేయకూడదు. ఇలా చేయండి, అలా చేయండి! అంటూ సూచనలు ఇవ్వకూడదు.

17. పరీక్షాపత్రాల మైల్యాంకన అనంతరం మూల్యాంకన పత్రమును (మొదటి మరియు 2వ పేజీను) ప్రశ్నాపత్రము నుండి విడదీసి సంబంధిత MRC కి విడివిడిగా సమర్పించవలెను.

18. తరగతులవారీగా సమాధానపత్రాలను కవరులో ఉంచి మండల విద్యాధికారిగారికి అందజేయాలి.

**మూల్యాంకనానంతర కార్యక్రమం :** విద్యార్థివారీగా వారు సాధించిన సామర్థ్యాల సాధనను ఉపాధ్యాయులకు పాఠశాల కార్డు మరియు 'విద్యార్థి ముఖపత్రము' (Student Face Sheet) రూపంలో అందిస్తారు. ఇది వ్యక్తిగతంగా ఏ విద్యార్థి ఏయే సామర్థ్యాలు సాధించారు, సామర్థ్యాల ప్రగతిననుసరించి, ఏ అంశాలపట్ల మరింత శ్రద్ధ వహించాలి?? ఎలాంటి తర్ఫీదునివ్వాలి?? అనే వ్యక్తిగత లక్ష్యాలు నిర్ధారించి, అమలుపరుస్తారు.

**పరీక్షా నిర్వహణకు విధివిధానాలు :** నిర్దేశించబడిన పాఠశాలల్లో – ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల్లో చదివే 2, 3, 4, 5 తరగతుల విద్యార్థులకు 3R పరీక్ష నిర్వహణానంతరం అదేరోజు మూల్యాంకనం చేసి మార్కుల జాబితాలను సంబంధిత MEO లకు అదేరోజు అందించాలి.

MEO లు తమకు అందిన సమాచారాన్ని Online ద్వారా పిల్లల సామర్థ్యాలను తరగతి మరియు విషయాల (తెలుగు, ఇంగ్లీషు, గణితం) వారీగా 3 రోజుల లోపుగా Data నమోదు చేయించాలి.

జిల్లాస్థాయి విద్యాధికారులు మరియు ప్రాజెక్టు అధికారులు పరీక్ష నిర్వహణ విధానం, మూల్యాంకన విధానాన్ని Data నమోదులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలి.

రాష్ట్రస్థాయిలో విద్యాశాఖ పరిధిలో ఉన్న AP Online సంస్థతో Online Data Entry Proforma ను రూపొందించి నిర్ణీత సమయానికి ముందే మండలాలకు చేరేవిధంగా చర్యలు చేపట్టాలి. మరియు మండలాల నుండి వచ్చిన Online Data ను సమీకరించి జిల్లాలు/మండలాలు/పాఠశాలలు వారీగా విద్యార్థుల యొక్క విషయ ప్రగతిపత్రాలను సిద్ధం చేయాలి.

www.eenforum.com

రాష్ట్ర విద్యా పరిశోధక మరియు శిక్షణాసంస్థ ఆధ్వర్యంలో AP Online ద్వారా సమీకరించిన Data report ఆధారంగా నిపుణులు విశ్లేషణ చేసి తరగతుల వారీ విషయ అవగాహన స్థాయిలను అంచనావేసి లోపాలున్నట్లయితే వాటిని గుర్తించి వారికి తగు బోధనా మార్గదర్శకాలను సూచిస్తారు. పై విశ్లేషణలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు కనీస సామర్థ్యాలను సాధించే దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, నిర్దిష్ట కాలపరిమితితో కూడిన అభ్యసనా కృత్యాలను (రెమిడియేషన్స్) రూపొందిస్తారు.

**Scores మూల్యాంకనము :** గణాంకాలను విశ్లేషించిన తరువాత SCERT గమనించిన విషయాలను అంశాలను వివిధ జిల్లాల విద్యాధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేస్తుంది. జాబితాలను ఆధారం చేసుకుని తదుపరి కార్యక్రమంగా,

★ AP Online వారి సహాయంతో SCERT ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి విద్యార్థికీ Online లో అందుబాటులో ఉంచబడతాయి.

★ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల విద్యార్థుల Online ప్రగతిపత్రాలను download చేసుకొని పాఠశాలయందు భద్రపరచవలెను.

★ విద్యార్థుల సామర్థ్యాల ప్రదర్శన ఆధారంగా (రెమిడియేషన్) ప్రత్యామ్నాయ బోధన అవసరమైన విద్యార్థులను గుర్తిస్తారు.

★ Online Data Entry ను AP Online కు CSE ద్వారా అప్పగించబడుతుంది.

**మూల్యాంకనం విశ్లేషణ, అధ్యయనం (Standardisation of the test after piloting) :** విషయ పరీక్షానంతరం ప్రశ్నాపత్రాన్ని మూల్యాంకనం చేసి, విశ్లేషించి ఫలితాలను అధ్యయనం చేసిన తరువాత నిర్దుష్ట గణాంకాల ఆధారంగా Tool ను Standardise చేయడం జరిగింది.

www.edmforum.com

# విషయాలవారీగా అధ్యయనం జరిపే విధానం

| ప్రశ్న సంఖ్య | తెలుగు | ప్రశ్న సంఖ్య | English | ప్రశ్న సంఖ్య | గణితం |
|---|---|---|---|---|---|
| వ్రాతపరీక్ష మార్కులు | | వ్రాతపరీక్ష మార్కులు | | వ్రాతపరీక్ష మార్కులు | |
| 1 | | 24 | | 47 | |
| 2 | | 25 | | 48 | |
| 3 | | 26 | | 49 | |
| 4 | | 27 | | 50 | |
| 5 | | 28 | | 51 | |
| 6 | | 29 | | 52 | |
| 7 | | 30 | | 53 | |
| 8 | | 31 | | 54 | |
| 9 | | 32 | | 55 | |
| 10 | | 33 | | 56 | |
| 11 | | 34 | | 57 | |
| 12 | | 35 | | 58 | |
| 13 | | 36 | | 59 | |
| 14 | | 37 | | 60 | |
| 15 | | 38 | | 61 | |
| మౌఖిక పరీక్ష మార్కులు | | మౌఖిక పరీక్ష మార్కులు | | 62 | |
| 16 | | 39 | | 63 | |
| 17 | | 40 | | 64 | |
| 18 | | 41 | | 65 | |
| 19 | | 42 | | 66 | |
| 20 | | 43 | | మౌఖిక పరీక్ష మార్కులు | |
| 21 | | 44 | | 67 | |
| 22 | | 45 | | 68 | |
| 23 | | 46 | | 69 | |
| మొత్తం మార్కులు | | మొత్తం మార్కులు | | 70 | |
| | | | | మొత్తం మార్కులు | |
| | | | | గ్రాండ్ టోటల్ | |

పరీక్ష నిర్వాహకుని పేరు మరియు సంతకము

www.edmforum.com